

# నీకు బదులుగా

నీవేదైనా తప్పు చేస్తే ఏమవుతుంది. అమ్మా నాన్నా చెప్పిన మాట వినకపోతే, దొంగతనం చేస్తే, అబద్ధం చెబితే, శిక్ష పడుతుందా? నీవు చేసిన తప్పుకు ఎప్పుడైనా ఎవరైనా ఆ శిక్ష తాము అనుభవించారా?

ఇదివరకు పద్ధతులు వేరుగా ఉండేవి. పిల్లలు తప్పు చేస్తే స్కూలులో బెత్తంతో కొట్టేవారు.

ఒక స్కూలులో పిల్లలు చాలా అల్లరి చేసేవారు. చాలా మంది టీచర్లు వారికి పాఠాలు చెప్పడం తమకి చేతగాదని వెళ్ళిపోయారు. చివరికి ఒక కొత్త మాట్సారు వచ్చారు.

అతడు చేసిన మొదటి పని క్లాసులో పిల్లలు తమ స్వంత రూల్సు పెట్టుకోవాలని చెప్పాడు. ఆ రూల్సు వారే మీరితే శిక్ష ఏమిటో కూడా వారే నిర్ణయించుకోమన్నాడు. వారు ఆ పని సీరియస్‌గా తీసుకుని తమ విషయంలో తాము క్రమ శిక్షణగా ఉండడం మాస్టారికి ఆశ్చర్యం వేసింది.

పిల్లలు పెట్టుకున్న నియమాలు: దొంగతనం, తిట్టుకోవడం, తన్నుకోవడం చేయరాదు. ప్రతిదానికీ శిక్ష ఒకటే. చొక్కా తీసేసి వీపుమీద పది బెత్తం దెబ్బలు.

**మొదటి రోజు** బాగానే గడిచింది. రెండవరోజు ఒక అబ్బాయి తెచ్చుకున్న అన్నం ఎవరో దొంగిలించారు. వెదికితే క్లాసులోకెల్లా బక్కగా, చిన్నగా ఉన్న అబ్బాయి దొంగ అని తేలింది.

దొంగతనానికి శిక్ష పది బెత్తం దెబ్బలు. ఆ అబ్బాయిని శిక్షించడానికి మాస్టారు సిద్ధపడుతున్నారు. ఆ అబ్బాయి చొక్కా విప్పమంటే విప్పడం లేదు.

చివరికి అతనిచేత చొక్కా విప్పించారు. చాలా సన్నగా పీలగా ఉన్నాడు. బెత్తం దెబ్బలకు తట్టుకునేలా లేడు. ఏడుస్తూ తన కుటుంబం ఎంత పేదరికంలో ఉన్నదో చెప్పాడు.

అది విని క్లాసంకటికీ జాలివేసింది. మరి శిక్ష మాటేమిటి? ఒక నియమానిన ఆ అబ్బాయి మీరాడు. శిక్ష పడాలి.

**ఉన్నట్టుండి** ఒక బలమైన పిల్లవాడు ముందుకి వచ్చాడు. అతడు తెచ్చుకున్న భోజనాన్నే ఆ బక్క పిల్లవాడు దొంగిలించింది. బక్క పిల్లవాడికి బదులుగా తాను బెత్తం దెబ్బలు భరిస్తానని అతడు చెప్పాడు. ఎవరి భోజనం దొంగతనం జరిగిందో అతడే ఆ దొంగకు పడాల్సిన శిక్ష తీసుకుంటానంటున్నాడు.

రూలును మీరినవాడికి బదులుగా మరొకడికి శిక్ష పడడానికి క్లాసంతా ఒప్పుకున్నారు. దెబ్బలు తిన్నాక ఆ బక్క పిల్లవాడు బలమైన పిల్లవాడితో "నా దెబ్బలు నువ్వు తిన్నావు. ఎప్పటికీ నీకు కృతజ్ఞతగా ఉంటాను" అనడం చూసి పిల్లలందరికీ కన్నీళ్లు వచ్చాయి.

పిల్లలూ, మీరు జీవితం మొత్తంలో చేసిన తప్పులకు మీకు బదులుగా ఒకరు శిక్ష అనుభవించిన సంగతి మీకు తెలుసా? నీకు బదులుగా యేసుక్రీస్తు సిలువపై చనిపోయాడు. నీ తప్పుల కోసం దేవుడు ఆయన్ని శిక్షించాడు. నీవు పాపివని దేవుని ఎదుట ఒప్పుకుంటే, యేసు చనిపోయాడు గనక దేవుడు నిన్ను క్షమిస్తాడు. నీవు అప్పుడు పరలోకానికి వెళ్లగలవు.

"మన యతిక్రమములనుబట్టి అతడు గాయపరచబడెను, మన దోషములనుబట్టి నలుగగొట్టబడెను; మన సమానార్థమైన శిక్ష అతనిమీద పడెను, అతడు పొందిన దెబ్బలచేత మనకు స్వస్థత కలుగుచున్నది" (యెషయా 53:5).

"ఆయన పొందిన గాయములచేత మీరు స్వస్థత నొందితిరి" (1పేతురు 2:24).

క్రైస్తవ సత్య గ్రంథశాల
ప్యాడిసన్‌పేట, తెనాలి-522 201
Christian Truth Book Room, Paddisonpet, Tenali-522 201